సర్కారు వైఫల్యాలను ఎండగట్టాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

- బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- పట్టణ నాయకులతో సమావేశం

వేములవాడ, జూన్ 3: కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎక్కడికక్కడ ప్రజల్లో ఎండగట్టాలని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ఆయన నివాసంలో మున్సిపల్ పరిధిలోని పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ, ప్రభుత్వంపై ఇప్పటికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. సంక్షేమ పథకాల అమలులో సర్కారు పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం చేయడంతో వందలాదిమంది రైతుల ధాన్యం వర్షానికి తడిసి మొలకెత్తిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులోనూ ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందన్నారు. మంజూరు పత్రాలను అందజేసి నాయకులు, అధికారులు చేతులు దులుపుకొన్నారని ఆరోపించారు. ఇల్లు మొదలు పెట్టాలంటే కనీసం కొంత నగదు చేతిలో ఉండాల్సి ఉండగా.. లబ్ధిదారుల అప్పు కోసం తిరిగే పరిస్థితి ఏర్పడిందన్నారు. రాజీవ్ యువవికాసం ద్వారా ఉపాధి కల్పించేందుకు పెద్ద ఎత్తున యువత నుంచి దరఖాస్తులు తీసుకున్నా.. మళ్లీ ఆ పథకాన్ని అమలు చేయకముందే వాయిదా వేశారని చెప్పారు. రేవంత్‌రెడ్డి పాలనను ఎక్కడికక్కడ ఎండగడుతూ, తొలి సీఎం కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో విజయం బీఆర్ఎస్‌దేనని ధీమా వ్యక్తం చేశారు. ఏడాదిన్నర కాంగ్రెస్ హయాంలోనే అనేక కష్టాలను చూసిన ప్రజలు.. తొలి సీఎం కేసీఆర్ సేవలను కొనియాడుతున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం వచ్చిన తొలినాళ్లలో పార్టీలో చేరిన నాయకులు కూడా తిరిగి ఇంటి ముఖం పట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

వేములవాడ పట్టణంలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా సత్తా చాటేందుకు ప్రతి ఒక్కరూ సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవిరాజు, ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్, సీనియర్ నాయకులు పొలాస నరేందర్, నరాల దేవేందర్, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, జోగిని శంకర్, సిరిగిరి చందు, నరాల శేఖర్, గోలి మహేశ్, నాయకులు నీలం శేఖర్, కొండ కనకయ్య, కొండ నర్సయ్య, వెంగళ శ్రీకాంత్ గౌడ్, అంజద్‌పాషా, చేపూరి రవీందర్, పీచర భాస్కర్‌రావు, వెంకట్‌రెడ్డి, వాసాల శ్రీనివాస్, గుడిసె సదానందం, ముద్రకోల వెంకటేశం, మల్లేశం, సుంకపాక రాజు, జడల చిన్న శ్రీనివాస్, సత్యనారాయణ, ప్రేమ్‌చారి, పైడి శ్రీనివాస్, రాంబాబు, పోతు అనిల్‌కుమార్, సందీప్, లిక్కిడి మహేందర్, హింగే కుమార్, మధు, దేవరాజు, హరీశ్, రాకేశ్, దిలీప్, సాయి, ఫర్వేజ్, అసద్, ఉమర్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

ఎగ్‌ఫ్రైడ్ రైస్‌లో జర్రపురుగు!

- నిలదీసిన భక్తుల మీదే దాడి..
- పోలీసులను ఆశ్రయించిన బాధితులు

వేములవాడ, జూన్ 3: రాజన్న దర్శించుకునేందుకు వచ్చిన ఓ కుటుంబం మంగళవారం జగిత్యాల బస్టాండ్ ప్రాంతంలోని ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌లో ఎగ్ ఫ్రైడ్ రైస్ ఆర్డర్ ఇచ్చి తింటున్నారు. ఇంతలోనే వాళ్ల పిల్లలకు తినిపించే క్రమంలో జిర్రపురుగు కనిపించడంతో వెంటనే సదరు మాస్టర్‌ను పిలిచి అడిగారు. అందుబాటులో లేని సదరు ఫాస్ట్ ఫుడ్ యజమానిని పిలిపించి అడగడంతో భక్తుల మీదే దాడికి ప్రయత్నించాడు. గొడవ తీవ్రస్థాయికి చేయడంతో పోలీసులకు సమాచారం అందించారు. తీరా పోలీసులు అక్కడికి చేరుకునేసరికి యజమాని దుకాణాన్ని బంద్ చేసి వెళ్లినట్లు బాధితులు తెలిపారు. రద్దీని ఆసరాగా చేసుకున్న కొందరు తినుబండారాలు అపరిశుభ్రంగా వడ్డిస్తున్నారని భక్తులు వాపోయారు.

అడ్మిషన్లు ప్రారంభం

సిరిసిల్ల రూరల్, జూన్ 3: ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ కళాశాలలో మొదటి విడుత ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని సిరిసిల్ల ప్రభుత్వ ఐటీఐ కళాశాల (మండెపల్లి) ప్రిన్సిపాల్ కవిత మంగళవారం ఒక ప్రటకనలో పేర్కొన్నారు. తంగళ్లపల్లి మండలం మండెపల్లి శివారులోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల (సిరిసిల్ల)లో 2025-27 విద్యా సంవత్సరానికి గానూ ఈ నెల 21వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు ఒరిజనల్ సర్టిఫికెట్లు, కుల ధ్రువీకరణ పత్రాలతో సంప్రదించాలన్నారు. ఎలక్ట్రిషన్, ఫిటర్, మోటర్ మోకానిక్ వెహికిల్, వెల్డర్, డీఎం సివిల్, మెకానిక్ ఫ్యాషన్ డీజైన్, టెక్నాలజీ ట్రేడ్‌లలో అవకాశం ఉందన్నారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

ఇల్లంతకుంట, జూన్ 3: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్‌లో అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ప్రత్యేకాధికారి శిరీష మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి గానూ మొదటిసారిగా ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ, బైపీసీ ఇంగ్లిష్ మీడియంలో గ్రూపులు ప్రారంభించినట్లు తెలిపారు. విద్యా బోధన కోసం అర్హులైన మహిళా అధ్యాపకులు ఈ నెల 7లోగా కళాశాలలో సంబంధిత విద్యార్హత పత్రాలతో సంప్రదించాలని సూచించారు.

నేడు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

రుద్రంగి/చందుర్తి, జూన్ 3: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 4న కోనరావుపేట మండల కేంద్రంలోని రైతువేదికలో ఉదయం 10.30గంటలకు నిర్వహించే పరిష్కార వేదికను రుద్రంగి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సెస్ ఏఈలు కుమారస్వామి, మహేశ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లూజ్‌లైన్, డ్యామేజ్ ఫోల్స్, వంగిన పోల్స్, బిల్లింగ్ వంటి సమస్యల పరిష్కారానికి సబ్ డివిజన్ పరిధిలోని వినియోగదారులు సమావేశానికి హాజరు కావాలని సూచించారు.

సర్వసభ్య సమావేశం

సిరిసిల్ల టౌన్, జూన్ 3: జిల్లా వెలమ సంక్షేమ మండలి పాలకవర్గ సర్వసభ్య సమావేశం ఈ నెల 29న నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు చిక్కాల రామారావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక పద్మనాయక కల్యాణ మండపంలో ఉదయం 10గంటలకు నిర్వహించే సమావేశానికి సభ్యులందరూ హాజరుకావాలని కోరారు.

మహిళా సంఘాల ద్వారా రుణాలిస్తున్నాం

- లబ్ధిదారులు ఇండ్లు నిర్మించుకోవాలి
- ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ

లబ్ధిదారులకు ఉత్తర్వులు అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ, కలెక్టర్

ఇల్లంతకుంట, జూన్ 3: నిరుపేదలకు మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల వరకు రుణం మంజూరు చేయిస్తామని, ఇండ్లు మంజూరైన వారందరూ నిర్మాణాలు చేపట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం జంగం రెడ్డిపల్లి మాతా అన్నపూర్ణేశ్వరి కల్యాణమండపంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝూతో కలిసి ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామాల్లో మొత్తం 760 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామన్నారు. లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలన్నారు. ఇండ్ల నిర్మాణానికి నాలుగు దఫాలుగా రూ.5లక్షలు మంజూరు చేస్తామని తెలిపారు. ఇసుక రీచ్‌లను అలాట్ చేశామని, ఇండ్ల నిర్మాణానికి ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తామన్నారు. 30 రోజుల్లో నింటి నిర్మాణం ప్రారంభించాలని, లేకుంటే రద్దుచేసే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శంకర్, మండల ప్రత్యేకాధికారి, డీసీవో రామకృష్ణ, తహసీల్దార్ ఫారుక్, ఎంపీడీవో శశికళ, తదితరులు పాల్గొన్నారు.

మామిడికాయల లోడ్‌కు వెళ్లొస్తుండగా..

- టాటా ఏస్ ట్రాలీని ఢీకొట్టిన లారీ
- అక్కడికక్కడే యువకుడి మృతి
- సోమారంపేట గ్రామంలో విషాదం

నవీన్ (ఫైల్)

ఇల్లంతకుంట, జూన్ 3: టాటా ఏస్ ట్రాలీ వాహనంలో మామిడికాయలు అన్‌లోడ్ చేసి తిరిగివస్తుండగా.. లారీ ఢీకొని ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషాదకర ఘటన మంగళవారం నిజామాబాద్ జిల్లాలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. ఇల్లంతకుంట మండలం సోమారంపేట గ్రామానికి చెందిన గొట్టం నవీన్(26) చిన్న తనంలో ఉండగానే తండ్రి మృతి చెందగా, తల్లి లచ్చవ్వ పెంచి పెద్దజేసింది. నవీన్ సొంతంగా టాటా ఏస్ ట్రాలీ వాహనం కొనుగోలు చేసి, తన కటుంబానికి పెద్దదిక్కుగా మారాడు. సిరికొండ గ్రామానికి చెందిన ఓ రైతు తన మామిడితోటలోని కాయలను టాటా ఏసీ వాహనం ద్వారా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మార్కెట్‌కు సోమవారం సాయంత్రం తరలించాడు. ఈ క్రమంలో నవీన్ లోడ్ ఖాళీ చేసి.. తిరుగు పయనమయ్యాడు. అర్ధరాత్రి సమయంలో నిజామాబాద్ జిల్లా టోల్‌గేట్ ప్రాంతంలో టాటా ఏస్ వాహనాన్ని లారీ ఢీకొనడంతో నవీన్ అక్కడికక్కడే మృతిచెందాడు. దీంతో సోమారంపేట గ్రామంలో విషాదం చోటుచేసుకున్నది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

గడ్డి చెక్కుతూ..బావిలోపడి..

ఎల్లారెడ్డిపేట, జూన్, 3: తమ పొలం వద్ద ఉన్న వ్యవసాయ బావి చుట్టూ ఉన్న గడ్డి, పొదలను తొలగించే క్రమంలో ఓ వృద్ధుడు కాలుజారి అందులోనే పడి మృతి చెందిన ఘటన తిమ్మాపూర్‌లో మంగళవారం చోటచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తిమ్మాపూర్‌కు చెందిన కరికె నాంపల్లి(75) రోజువారి మాదిరిగానే గ్రామశివారులోని వ్యవసాయ పొలం వద్దకు వెళ్లాడు. ఈ క్రమంలో బావి చుట్టూ ఉన్న ముళ్లపొదలు, గడ్డిని తొలగించే క్రమంలో ప్రమాదవశాత్తూ కాలుజారి బావిలో పడి మృతి చెందాడు. సాయంత్రం వరకు నాంపల్లి ఇంటికి రాకపోవడంతో ఆయన కూతురు శైలజ బావి వద్దకు వెళ్లి చూడగా, అందులో మృతదేహం కనిపించింది. సమాచారం అందుకున్న పోలీసులకు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

తండ్రిని హత్య చేసిన కొడుకు అరెస్ట్

చందుర్తి, జూన్ 3: నిత్యం తాగొచ్చి తల్లిని వేధిస్తున్నాడని తండ్రిని కారుతో ఢీకొట్టి హత్య చేసిన కొడుకును పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. ఈ మేరకు చందుర్తి ఠాణాలో సీఐ వెంకటేశ్వర్లు వివరాలు వెల్లడించారు. దేవునితండాకు చెందిన జాటోత్ తిరుపతి- అమీన దంపతులు. వీరికి కొడుకు రాజేశ్ ఉన్నారు. అయితే తండ్రి తిరుపతి నిత్యం తాగొచ్చి తల్లితో గొడవలు పడడంతో కొడుకు రాజేశ్ పలుమార్లు హెచ్చరించాడు. అయినా తీరు మార్చుకోలేదు. ఈ నెల 2న సైతం తండ్రి మళ్లీ తల్లితో గొడవ పడుతున్నాడని సమాచారం రావడంతో రాజేశ్ వేములవాడ నుంచి కారులో ఇంటికి బయలుదేరాడు. గ్రామానికి చేరుకోగానే, తండ్రి రోడ్డుపై నిల్చొని ఉండడం చూశాడు. అప్పటికే ఆగ్రహంతో ఉన్న రాజేశ్ కారుతో తండ్రిని ఢీకొట్టాడు. స్థానికులు అంబులెన్స్‌లో వేములవాడ దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందాడు. అయితే తండ్రిని కక్షపూరితంగా హత్య చేసిన రాజేశ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించి కారును స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

క్షయ వ్యాధి అవగాహన

ముస్తాబాద్, జూన్ 3: బంధనకల్‌లో క్షయ వ్యాధి నివారణపై పోతుగల్ పీహెచ్‌సీ వైద్యాధికారి గీతాంజలి అవగాహన కల్పించారు. మంగళవారం సిబ్బంది టీబీ ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా బంధనకల్ ఉప ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధిపై వివరించారు. ఇక్కడ డాక్టర్ గీతాంజలి, టీబీ సూపర్‌వైజర్ ఎస్‌టీఎస్ మహిపాల్, టీబీ నోడల్ సీహెచ్ ప్రసాద్, ఎంఎల్‌హెచ్‌పీ ఉదయ్, తదితరులు ఉన్నారు.

ఎస్ఐగా అంజయ్య

వేములవాడ రూరల్, జూన్ 3: వేములవాడ రూరల్ ఎస్ఐగా అంజయ్యను నియమిస్తూ ఎస్పీ మహేశ్ బి గితే ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న మారుతి పదవీ విరమణ పొందడంతో చందుర్తి ఎస్ఐ అంజయ్యను ఇక్కడికి బదిలీ చేశారు.

బియ్యం పంపిణీ

ఇల్లంతకుంట, జూన్ 3: గొల్లపలిలో నిరుపేద కుటుంబానికి చెందిన నిరుపేద దాసరి లక్ష్మణ్ వారంక్రితం పిడుగుపడి మృతిచెందగా, మంగళవారం బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ కేటీఆర్ యువసేన సోషల్ మీడియా మానకొండూర్ ఇన్‌చార్జి ఓరుపుల రాములుయాదవ్ 25 కిలోల బియ్యం, 5కిలోల నూనె అందజేశారు. ఇక్కడ బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పత్రి అంజయ్య, ముద్దాల మల్లయ్య, దాసరి మల్లేశం, నాయకులు, తదితరులు ఉన్నారు.

ఆగుదామా.. సాగుచేద్దామా..

- ముందే పలుకరించినరుతుపవనాలు
- ప్రస్తుతం ముఖంచాటేసిన వరణుడు
- అయోమయంలో అన్నదాతలు
- సాగులో వెనుకపడతామని బిగాలు

వానకాలం సీజన్ ప్రారంభం నుంచే రైతుల పరిస్థితి అయోమయంగా మారింది. ముందస్తుగానే నైరుతి రుతుపవనాలు ప్రవేశించి భారీ వర్షం కురియడంతో రైతులకు ఏమి చేయాలో పాలుపోవడం లేదు. ఏటా జూన్‌లో వర్షాలు కురిసి.. అతివృష్టి లేక అనావృష్టి పరిస్థితులు ఎదురయ్యేవి. కానీ ఈసారి గతంలో ఎన్నడూ లేనివిధంగా రైతులు దుక్కలు దున్ని సిద్ధం చేసుకోక ముందే వర్షాలు సమృద్ధిగా కురిసి అయోమయంలోకి నెట్టేశాయి. ఈ క్రమంలో నేల పూర్తిగా తడిసిపోయిన తర్వాత మళ్లీ వరణుడు ముఖం చాటేయడంతో విత్తనాలు విత్తేందుకు సాగు చేద్దామా.. ఆగుదామా.. అనే సందిగ్ధంలో పడిపోయారు.

- కోనరావుపేట, జూన్ 3

విత్తనాలు విత్తేందుకు దుక్కి సిద్ధం చేస్తున్న రైతు

రైతులు యాసంగి సాగులో వచ్చిన వరి పంటను విక్రయించుకునే సమయానికి ముందే తొలుకరి పలుకరించింది. దీంతో ఈదురుగాలు, ఉరుములు మెరుపులతో కూడిన భార్షీం కురియడంతో కొనుగోలు కేంద్రాలలో వరిధాన్యం తడువగా, రైతులు ఎలాగోలా ధాన్యాన్ని ఆరబెట్టి విక్రయించుకున్నారు. ఈ క్రమంలో రోహిణికార్తె దాటే వరకు విశ్రాంతి తీసుకోవచ్చని భావించిన అన్నదాతలను ముందస్తుగా వరణుడు పరుగులు పెట్టించాడు. గతంలో ఎన్నాడూ లేని విధంగా భిన్నమైన వాతావరణం ఎదురవడంతో భవిష్యత్ ఎలా ఉంటుందో అని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం వర్షాలు సమృద్ధిగా కురిసినా తీరా విత్తనాలు విత్తిన తర్వాత పడకపోతే పరిస్థితి ఎలా ఉంటుందోనని కలవరపడుతున్నారు. ఇప్పటికే కొందరు రైతులు దుక్కి దున్ని సిద్ధంగా ఉంచగా, వర్షం కురియడంతో మళ్లీ దున్నవాల్సిన పరిస్థితి నెలకొందని, మరికొందరు చేలల్లో ఉన్న వ్యర్థాలను తొలగించే దుక్కిని సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు.

కాలం..అనుకూలమా? ప్రతికూలమా?

ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు ముందుగానే ప్రవేశించి రోహిణి కార్తెలోనే వర్షాలు కురుస్తున్నాయి. కానీ సాధారణంగా రోహిణి కార్తెలో ఎండవేడిమి అధికంగా ఉంటే రైతులు దుక్కులు దున్ని సిద్ధంగా ఉంచేవారు. అప్పుడు పంటలకు నష్టం కలిగించే క్రిమికీటకాలు వేడిమితో బయటకు వచ్చి నశించిపోయేవి. కానీ వర్షాలు సమృద్ధిగా కురిసి నేల చల్లబడింది. ఈ క్రమంలో రైతులు రోహిణి కార్తె తరువాత వచ్చే మృగశిర కార్తెలో విత్తనాలు విత్తుకుంటే అనుకూలంగా ఉంటుంది. విత్తనాలు మంచిగా మొలకెత్తి అధిక దిగుబడులు అవకాశం ఉంది. కానీ విత్తనాలు విత్తక వర్షాలు పడకపోతే ప్రతికూల పరిస్థితులు రైతులు ఎదుర్కొనవల్సి వస్తుంది. ఈ క్రమంలో రైతులు ఏమిచేయాలో తోచక విత్తనాలు కొనుగోలు చేసి విత్తేందుకు సిద్ధంగా ఉన్నారు.

రైతు నెత్తిన విత్తన భారం

వర్షాలు ఓ వైపు దోబుచూలాడుతుంటే మరో వైపు రైతులకు విత్తన భారం పెరిగిపోయింది. గతంలో కన్న పత్తి విత్తనాల రేటు పెరగడంతో రైతులకు ఆర్థిక భారం పెరగనున్నది. ఇక ఇప్పటికే ముందస్తుగా దుక్కిలు దున్ని సిద్ధంగా చేసుకుంటే వర్షాలు కురిసి నేలంతా బిగుసుకుపోయింది. ఈక్రమంలో రైతులు ట్రాక్టర్‌తో మళ్లీ దుక్కి దున్నాల్సిన పరిస్థితి నెలకొనగా, పెట్టుబడి ఖర్చులు పెరగనున్నాయి. అలాగే ఒకవేళ దుక్కి దున్ని విత్తనాలు పెడితే విత్తనాలు మొలకెత్తకపోతే విత్తనాలు కొనవాల్సిన పరిస్థితి నెలకొన్నది. దీంతో ముందస్తు వానలతో రైతులు అయోమయంలో పడ్డారు.

అదను చూసి విత్తనాలు వేయాలి

వర్షాలు ముందస్తుగా కురిసిన నేపథ్యంలో అన్నదాతలు దుక్కిలను సిద్ధం చేసుకోవాలి. భూమిలో తేమ శాతం పెరిగాకే విత్తనాలు వేయాలి. నైరుతి రుతుపవనాలకు తోడు అల్పపీడన ప్రభావం వలన ఉరుములు మెరుపులతో వర్షం కురిసింది. ఈ నెల మొదటి వారం తర్వాత అదను చూసి విత్తనాలు వేసుకోవాలి.

- సందీప్, ఏవో (కోనరావుపేట)

రెండుసార్లు దుక్కి దున్నిన..

ఈ ఏడాది గతంలో ఎన్నడూ లేనివిధంగా రోహిణి కార్తెకు ముందే వర్షాలు పడ్డయి. అప్పటికే దుక్కి దున్ని సిద్ధం అయినప్పటికి విత్తనాలు పెట్టనియకుండా భూమింతా తడిగా అయిపోయింది. దీంతో వారంపాటు ఎండ అధికంగా ఉంటే తప్ప మళ్లీ దుక్కులు దున్నాడానికి వీలుకాదు. ఇప్పటికే రెండు మార్లు దుక్కి దున్ని విత్తనాలు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాం. వర్షాలు కురియక పోతే అధిక ఆర్థిక భారం పడనున్నది.

- ఎండ్రాల రాజు, యువరైతు, (మామిడిపల్లి)

విత్తడానికి సిద్ధంగా ఉన్నాం

నాకున్న నాలుగెకరాల తోపాటు మరో రెండెకరాలు కౌలుకు తీసుకుని పత్తి సాగుకు సిద్ధమయ్యాను. రుతుపవనాలు ఈసారి ముందు గా రావడంతో దుక్కి తడిగా మారింది. మరోసారి ట్రాక్టర్‌తో దున్ని విత్తనాలు వేయాల్సి ఉంటుంది. వర్షం ముఖం చాటేయడంతో అయోమయంగా ఉన్నది.

- ఉప్పల శేఖర్, యువరైతు (మంగళ్లపల్లి)

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

ఇల్లంతకుంట రూరల్, జూన్ 3: భూ సమస్యల పరిష్కారం కోసమే గ్రామాల్లో భూ భారతి చట్టం ద్వారా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ పేర్కొన్నారు. ముస్కాన్‌పేటలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఆయన హాజరై, మాట్లాడారు. ఈ నెల 3నుంచి 20వరకు ప్రతి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. భూసమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. సాదాబైనామా దరఖాస్తులకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రస్తుతం భూమి ఎవరి కబ్జాలో ఉంటే పంచనామా నిర్వహించి స్థానికంగా విచారణ చేసి పట్టాలు ఇస్తామని తెలిపారు. భూముల మ్యుటేషన్ సమయంలో కుటుంబ సభ్యులందరికి తప్పనిసరిగా నోటీసులు జారీ చేయాలని, 30రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేసేలా మార్పులు తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇక్కడ ఆర్డీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ ఫారుఖ్, తదితరులు ఉన్నారు.

ఇల్లంతకుంట రూరల్: ముస్కాన్‌పేటలో రైతుతో మాట్లాడుతున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ

సిరిసిల్ల రూరల్/ముస్తాబాద్/చందుర్తి/ వేములవాడ రూరల్/కోనరావుపేట, జూన్ 3: తంగళ్లపల్లి మండలం చింతలఠాణాలో రెవెన్యూ సదస్సును సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని బోనాల, ముష్టిపల్లిలో తహసీల్దార్ మహేశ్‌కుమార్, ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి. కొండాపూర్‌లో తహసీల్దార్ సురేశ్, డీటీ అపర్ణ, చందుర్తి మండలం తిమ్మాపూర్, అనంతపల్లి, మర్రిగడ్డలో తహసీల్దార్ శ్రీనివాస్, వేములవాడ, వేములవాడ రూరల్ మండలాల్లోని సంకెపల్లిలో, శాత్రాజుపల్లి, జయవరం, ఎదురుగట్లలో తహసీల్దార్లు విజయప్రకాశ్‌రావు, అబుబాకర్, కోనరావుపేట మండలం కొలనూర్, బావుసాయిపేటలో తహసీల్దార్ వరలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

పశువుల తొట్టెను శుభ్రం చేస్తున్న జీపీ కార్మికుడు

నాచు తొలగించి.. తాగునీరందించి..

- 'నమస్తే' కథనానికి స్పందన

కోనరావుపేట, జూన్ 3: కనగర్తిలో మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు గానూ ఏర్పాటు చేసిన నీటితొట్టె నాచుతోపాటు చెత్తాచెదారంతో పేరుకుపోయింది. దీంతో కలుషితమైన నీటిని తాగేందుకు జీవాలు ఇబ్బందిపడ్డాయి. ఈ క్రమంలో 'తొట్టెంతా నాచే' శీర్షిక సోమవారం నమస్తే తెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. జీపీ కార్యదర్శి కవితారెడ్డి పంచాయతీ కార్మికులతో తొట్టెలోని కలుషితమైన నీటిని తొలగింపజేయించారు. నాచు, చెత్తచెదారాన్ని తీసి వేయించి బ్లిచింగ్‌తో శుభ్రం చేయించి, తొట్టెలో స్వచ్ఛమైన నీరు నింపడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

ముందస్తు బడిబాట

ఎల్లారెడ్డిపేట, జూన్ 3: మండల కేంద్రంలోని కిషన్‌దాస్‌పేటలో ముందస్తు బడిబాట మంగళవారం నిర్వహించారు. ఎంఈవో జీ కృష్ణహరితో కలిసి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సర్కారు బడిలో సకల సౌకర్యాలతో ఇంగ్లిష్ మీడియంలో ఉచితంగా విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. ప్రతినెలా తల్లిదండ్రులతో సమావేశం నిర్వహిస్తూ, జవాబుదారీతనంతో విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. ఇక్కడ హెచ్ఎం భట్టారి సంపత్‌కుమార్. ఉపాధ్యాయులు తుమ్మనపెల్లి నరేశ్. మిట్టపల్లి ప్రశాంత్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్ కవిత, తదితరులు ఉన్నారు.

పాఠశాలలను బలోపేతం చేయాలి

తెలంగాణ చౌక్, జూన్ 3: పభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయాలని మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. 'ప్రభుత్వ పాఠశాలలు నిలబడాలి- చదువుల్లో అంతరాలు పోవాలి' అనే నినాదంతో పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త పర్యటనలో భాగంగా మంగళవారం ఆయన సిరిసిల్ల చేరుకొని, మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాల్సిన పూర్తి బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఇక్కడ ఉపాధ్యక్షురాలు మంగ, కార్యవర్గ సభ్యులు నాగమణి, దర్మన మూర్తి, శ్రీధర్, రాజు తదిరులు ఉన్నారు.

నాణ్యమైన విత్తనాలతో దిగుబడులు

రుద్రంగి, జూన్ 3: నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు పొందవచ్చని వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ వెంకటరామ్ పేర్కొన్నారు. నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా మంగళవారం జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వెంకటరామ్, మార్కెట్ కమిటీ చెర్మెన్ చెలుకల తిరుపతి, వ్యవసాయ అధికారులు రైతులు నాణ్యమైన విత్తనాలు అందజేశారు. ఇక్కడ మానాల పీఏసీఎస్ చెర్మన్ ఏలేటి చిన్నారెడ్డి, ఏవో ప్రియదర్శిని, ఏఈవో జ్యోతి, వెంకటేశ్, తదితరులు ఉన్నారు.

చందుర్తి, జూన్ 3: మండల కేంద్రంలోని రైతు వేదికలో 'నాణ్యమైన విత్తనం-రైతన్నకు నేస్తం' కార్యక్రమంలో భాగంగా ముగ్గురు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేశారు. ఇక్కడ ఏవో అనూష, ఏఈవోలు జోగేశ్వర్, శిరీష, రమ్య, ప్రవీణ్, శారద ఉన్నారు.

వేములవాడ రూరల్, జూన్ 3: మారుపాక,